RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 249 శుక్రవారం, సెప్టెంబర్ 25, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ

విజయం ఖాయం



హైదరాబాద్, సెప్టెంబర్ 24:

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు చెంప పెట్టు అని అభివర్ణించారు. ఇది అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠమని అన్నారు. పార్టీ ఫిరాయింపునకు పాల్పడిన ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారంలో సుప్రీంకోర్టు గురువారం స్పందించింది.ఈ నేపథ్యంలో దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ం ఓ ప్రకటన విడుదల చేసింది. నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసిందని.. నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయించిందని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో.. రెండు ఫిరాయింపు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికలో బీజేపీ ఘనవిజయం ఖాయమని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు.దానం నాగేందర్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతుందని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారని తెలిపారు. దీనిపై తెలంగాణ హైకోర్టును బీజేపీ ఆశ్రయిస్తే.. 2024 ఏప్రిల్ 23 నుంచి ఆయనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించిందని.. దీన్ని సుప్రీంకోర్టు తాజాగా సమర్థించిందని అన్నారు.

సుప్రీంకోర్టులో దానం పిటిషన్ తిరస్కరణ..

ఇక ఖైరతాబాద్‌లో ఉప ఎన్నికే!

- దానం నాగేందర్ అనర్హత వేటును సమర్థించిన సుప్రీంకోర్టు
- ఉప ఎన్నికలో పోటీ చేసుకోవాలని సూచన
- పదవితో పాటు పార్టీ మారితే ఫిరాయింపేనని స్పష్టీకరణ
- తీర్పు నేపథ్యంలో సీఎం నివాసానికి వెళ్లిన దానం
- సుప్రీం తీర్పు పట్ల బీఆర్ఎస్, బీజేపీ హర్షం





హైదరాబాద్ :ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హైకోర్టు తీర్పును సమర్థించింది. ఉపఎన్నికలో పోటీ చేయాలని సూచించింది. పదవితో పాటు పార్టీ మారితే ఫిరాయింపు కిందకే వస్తుందని, అది తప్పని తేల్చి చెప్పింది. దీంతో హైకోర్టు తీర్పు అమల్లోకి రానుంది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ గెలిచారు. 2024లో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. అదే ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీనిపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 18న దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది. ఖైరతాబాద్ నియోజకవర్గం ఖాళీ అయినట్లు కూడా పేర్కొంది. ఆ తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు.అయితే సుప్రీంకోర్టు ఆయన అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఖైరతాబాద్ ఎమ్మెల్యే పదవి ఖాళీగా మారిన నేపథ్యంలో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది.సీఎం నివాసానికి దానంసుప్రీంకోర్టు తీర్పు వెలువడే వరకు దానం నాగేందర్ ఖైరతాబాద్ వినాయకుడి వద్దే ఉన్నారు. నిమజ్జన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. తీర్పు నేపథ్యంలో ఆయన అక్కడి నుంచి బయలుదేరి సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లినట్లు సమాచారం. తదుపరి కార్యాచరణపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు సుప్రీంకోర్టు తీర్పు పట్ల బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు హర్షం వ్యక్తం చేశాయి.

క్షుద్ర పూజలు చేశానంటూ

తప్పుడు ప్రచారం



హైదరాబాద్, సెప్టెంబర్ 24: క్షుద్ర పూజలు చేశానని కాంగ్రెస్ పార్టీ నేతలు తనపై తప్పుడు ప్రచారం చేశారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌పై అన్ని సాక్ష్యాధారాలతో కేసు ఫైల్ చేశానని చెప్పారు. ఈ విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు. తన పిటిషన్‌ను కోర్టు అనుమతించిందని అన్నారు. సెప్టెంబర్ 30వ తేదీన తన స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తామని కోర్టు స్పష్టం చేసిందని తెలిపారు. గురువారం నాంఎల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు వద్ద ఆయన మాట్లాడారు.తనపై అసత్య ప్రచారాల డెఫర్మేషన్ (పరువు నష్టం) కేసు ఫైల్ చేశానని పేర్కొన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు ఏమైందని కాం గ్రెస్ నేతలను ఈ సందర్భంగా నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లైనా డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదని ఆరోపించారు. సభ హక్కుల ఉల్లంఘన నోటీస్ ఇచ్చినా స్పీకర్ పట్టించుకునే పరిస్థితి లేదని పెదవి విరిచారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అబద్ధాలు తప్ప.. చేసింది ఏమి లేదని అన్నారు. తన విషయంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, అద్దంకి దయాకర్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని నిప్పులు చెరిగారు.

సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిష్టాత్మక పురస్కారం.



-'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026' అవార్డుకు ఎంపిక

హైదరాబాద్, సెప్టెంబర్ 24:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక పురస్కారం ఆర్యదాన్ మహమ్మద్-2026కు ఎంపికయ్యారు. ఈ ఏడాది బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డును ఆయన అందుకోనున్నారు. శుక్రవారం కేరళంలోని నిలంబూరులో జరిగే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డికి ఈ అవార్డును నిర్వాహకులు ప్రదానం చేయనున్నారు. రేవంత్ రెడ్డి పాలనలో రైతులు, బీసీలు, సామాన్య పౌరుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకుగాను ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకుల జ్యూరీ వెల్లడించింది. ప్రజాస్వామిక విలువలపై సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధతను ఈ సందర్భంగా జ్యూరీ ప్రశంసించింది. ఆర్యదాన్ మహమ్మద్ నాలుగో వర్ధంతి సందర్భంగా (శుక్రవారం) ఈ పురస్కారాన్ని సీఎం రేవంత్ రెడ్డి అందుకోనున్నారు. కేరళంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన దివంగత సీనియర్ నేత, మాజీ మంత్రి ఆర్యదాన్ మహమ్మద్ స్మారకార్థం ఈ పురస్కారాన్ని ఏర్పాటు చేశారు.

భారీ వర్షాలు.. జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు

జారీ చేసిన చంద్రబాబు



అమరావతి, :ఏపీలో తీవ్ర వాయుగుండం కారణంగా భారీ వ ర్షాల నేపథ్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతా ధికారులతో ఆయన అత్యవసర టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సహాయక చర్యలు, ముందస్తు ప్రాణ నష్ట నివారణ చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.వాతావరణం పూర్తిగా అనుకూలించి వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ఏ ఒక్క అధికా రి కూడా అశ్రద్ధ వహించకూడదని సూచించా రు. జలాశయాలు, నదుల్లో పెరుగుతున్న నీటిమట్టాలను, ఇన్-ఫ్లోలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేశారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత అధికారులదేనని తేల్చి చెప్పారు.వరద ముంపునకు గురైన బాధితులకు నాణ్యమైన ఆహారం, మంచినీరు, అత్యవసర వైద్య సదుపాయాలు మరియు మందులు నిరంతరం అందుబాటులో ఉంచాలన్నారు. ఈదురు గాలుల వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా, వర్షాలు తగ్గిన వెంటనే పంట నష్టంపై కచ్చితమైన అంచనాలు రూపొందించి నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా నిలుస్తుందనే నమ్మకం కలిగించాలని కలెక్టర్లకు తేల్చి చెప్పారు.

హైదరాబాద్ గణేశ్ బందోబస్తు విధుల్లో

ఎస్సై దుర్మరణం.

- నిందితుడి కోసం పోలీసుల గాలింపు
- గణేశ్ నిమజ్జన బందోబస్తు విధుల్లో ఎస్సై వెంకన్న మృతి
- హైదరాబాద్‌లో గుర్తుతెలియని ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఘటన
- ప్రమాదం తర్వాత స్వగ్రామానికి వెళ్లగా ఆరోగ్యం క్షీణించి కన్నుమూత
- కుటుంబానికి అండగా ఉంటామని పోలీస్ కమిషనర్ సజ్జనార్ హామీ
- పరారీలో ఉన్న నిందితుడి కోసం సైఫాబాద్ పోలీసుల గాలింపు



హైదరాబాద్ :భాగ్యనగర గణేశ్ నిమజ్జన బందోబస్తు విధుల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన ఓ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) చికిత్స పొందుతూ మృతిచెందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టూటౌన్ ఠాణాలో ఎస్సైగా పనిచేస్తున్న కె. వెంకన్న (57) ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. వరంగల్ జిల్లాకు చెందిన ఆయన, గణేశ్ నిమజ్జన బందోబస్తు కోసం ప్రత్యేకంగా హైదరాబాద్‌కు వచ్చారు.

తెలంగాణలో ట్రాఫిక్, రోడ్డు భద్రతకు ప్రత్యేక బ్యూరో

హైదరాబాద్, సెప్టెంబర్ 24:

తెలంగాణలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌ను మరింత మెరుగ్గా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ(టీఎంఏఆర్ఎస్) బ్యూరోను ఏర్పాటు చేయనుంది. ఇందులో భాగంగా రాష్ట్ర పోలీస్ విభాగంలో ప్రత్యేక విభాగంగా టీజీ టీఎంఏఆర్ఎస్‌ను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ బ్యూరో పని చేస్తుంది. ఏడీజీపీ లేదా ఐజీ స్థాయి అధికారిని ఈ బ్యూరోకు డైరెక్టర్‌గా నియమించనున్నారు. ఇది ట్రాఫిక్ నిర్వహణ, ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై రాష్ట్రవ్యాప్తంగా పర్యవేక్షణ చేస్తుంది. హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, ఓఆర్ఆర్‌పై ప్రత్యేక హైవే పెట్రోలింగ్ కూడా నిర్వహిస్తుంది. రోడ్డు ప్రమాదాలపై శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు జరుపుతుంది. ప్రతి ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ పరిశీలిస్తుంది. ఉంచుతుంది. రిపీట్, సీరియల్ ట్రాఫిక్ ఉల్లంఘనదారులపై ప్రయాణ భద్రతపైనా పర్యవేక్షణ చేస్తుంది.

ఫిరాయింపు రాజకీయాలకు

చరమగీతం పాడాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 24:



తాజా రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా ఫిరా యింపుల రాజకీయాలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాం శంగా మారాయి. ఒక పార్టీ గుర్తుపై గెలిచి, మరో పార్టీలోకి ఫిరాయించడం నైతికతకే మచ్చ అని ఆయన మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలకు సిగ్గు రాలేదని, ఆయా రామ్, గయా రామ్ సంస్కృతిని ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ వ్యవహారంలో వాస్తవాలను కప్పిపుచ్చి కొన్ని మీడియా సంస్థలు తీర్పును వక్రీకరిస్తు న్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపుల రాజకీయాలను సమర్థిస్తూ ఎవరి కి వారే తమ విజయంగా చెప్పుకోవడం వారి అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమని, ఈ తీర్పు ఆ రెండు పార్టీలకు చెంపపెట్టు వంటిదని స్పష్టం చేశారు.ఈ అనైతిక రాజకీయాలకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైం దని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఖైరతా బాద్‌లో ఉప ఎన్నిక అనివార్యమని, నైతికతను మంటకలిపిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఆ ఎన్నికల్లో పోటీ చేసే అర్హతే లేదని తేల్చిచెప్పారు. హిందూ బంధువులు, ప్రజలంతా ఏకమై ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న ఈ రెండు పార్టీలను రాజకీయంగా నిమజ్జనం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీ కూడా ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడకుండా ప్రజలే గట్టి గుణపాఠం చెప్పాలని, ఈ ఎన్నికల ద్వారా అలాంటి బలమైన సంకేతాలను పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం అధ్వానంగా రోడ్లు

- చిన్నపాటి వర్షానికే పట్టణ రోడ్లన్నీ బురదమయం
- అధికారుల నిర్లక్ష్యంపై కాలనీ ప్రజల తీవ్ర ఆగ్రహం..
- రోడ్డు నిర్మించకుంటే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం..
- శ్రీనివాస్ హిల్స్ కాలనీ ప్రజల ఆగ్రహం



పరిగి, సెప్టెంబర్ 25 (తెలంగాణ డైలీ న్యూస్) :

అధ్వానంగా రోడ్డు చిన్నపాటి వర్షానికే బురద మయంగా మారుతున్న పరిస్థితి ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు, రోడ్డు నిర్మించాలని అనేకసార్లు సంబంధిత అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కాలనీ ప్రజలు, ?వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపాలిటీలో అధికారుల బాధ్యతారాహిత్యం పరాకాష్టకు చేరుకుంది. అభివృద్ధి మాట దేవుడెరుగు, కనీసం ప్రాణాలు కాపాడే రోడ్లు వేయడంలో కూడా మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. పరిగి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు శ్రీనివాస్ హిల్స్ కాలనీలో రోడ్లు పూర్తిగా ధ్వంసమై, నూటికి నూరు శాతం బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తున్నాయి. గత వారం రోజులుగా కాలనీ ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తూ మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకుంటున్నా, వారి చెవికి ఎక్కకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ?ప్రమాదకరంగా మారిన ఈ రోడ్ల దుస్థితిని స్వయంగా ఫోటోలు తీసి, ఆధారాలతో సహా మున్సిపల్ అధికారులకు పంపినప్పటికీ వారిలో ఏమాత్రం చలనం లేదు. బాధ్యత గల స్థానాల్లో ఉండి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారుల వైఖరిపై కాలనీవాసులు



మండిపడుతున్నారు. రోడ్డుపై పేరుకుపోయిన బురద కారణంగా ఇప్పటికే పలువురు పాఠశాల విద్యార్థులు, అమాయక వాహనదారులు, కాలనీ ప్రజలు రోడ్డుపై జారికిందపడి తీవ్రంగా గాయాల పాలయ్యారు. నిత్యం స్కూళ్లకు వెళ్లే చిన్న పిల్లలు బురద రోడ్డుపై పడిపోయి గాయపడుతుంటే చూడలేకపోతున్నామని తల్లిదండ్రులు కన్నీటి పర్యమంతమవుతున్నారు.ఇంత జరుగుతున్నా మున్సిపల్ చైర్మన్, కమిషనర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు మొద్దునిద్ర వీడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోయాక స్పందిస్తారా అంటూ నిలదీస్తున్నారు. కేవలం కాగితాల మీద అభివృద్ధి తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న కష్టాలు అధికారులకు కనిపించడం లేదా? వారం రోజులుగా ఫోన్లు చేసి మొరపెట్టుకున్నా కనీస స్పందన లేకపోవడం మున్సిపాలిటీ పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధిని ఎత్తిచూపుతోంది. ?ఈ సందర్భంగా కాలనీ ప్రజలు,

స్థానికులు తీవ్ర ఆగ్రహంతో మాట్లాడుతూ.. అధికారులకు వారం రోజులుగా వేడుకుంటున్నా ఎవరికీ చీమ కుట్టినట్లు కూడా లేదు. మా పిల్లలు బడికి పోవడానికి రోజూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. బురదమయమైన ఈ దారుల వల్ల పెద్ద మనుషులు, వృద్ధులు నడవలేక జారిపడి ఆసుపత్రులపాలవుతున్నారు. మా గోడు పట్టించుకోని ఇలాంటి నిర్లక్ష్యపు అధికారులకు కుర్చీల్లో కూర్చునే అర్హత లేదు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి, యుద్ధ ప్రాతిపదికన శ్రీనివాస్ హిల్స్ కాలనీ రోడ్లను బాగు చేయాలి. లేదు మున్సిపల్ కార్యాలయం ముటడిస్తామని హెచ్చరించారు.

– అనేక సార్లు విన్నవించిన పట్టించుకోరా.. ఆకారపు రాజు

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆకారపు రాజు మాట్లాడుతూ.. ?గత వారం రోజులుగా అధికారులకు ఫోన్లు చేసి, మొరపెట్టుకుంటున్నా ఎవరికీ చీమ కుట్టినట్లు కూడా లేదు. మా శ్రీనివాస్ హిల్స్ కాలనీలో రోడ్లు పూర్తిగా బురదమయంగా మారడంతో నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని తిరగాల్సి వస్తోంది. బడికి వెళ్లే చిన్నారులు, స్కూలు పిల్లలు బురదలో జారి కిందపడి తీవ్రంగా గాయాలపాలవుతున్నారు. నిత్యం వాహనదారులు, పెద్ద మనుషులు, వృద్ధులు జారి పడి ఆసుపత్రుల పాలవుతుంటే ఈ దద్దమ్మ అధికారులకు కనిపించడం లేదా? ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులకు కుర్చీల్లో కూర్చునే అర్హత లేదు. తక్షణమే మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి యుద్ధ ప్రాతిపదికన శ్రీనివాస్ హిల్స్ కాలనీ రోడ్లకు మరమ్మతులు చేపట్టి బాగు చేయాలని ఆకారపు రాజు డిమాండ్ చేశారు.

గర్భిణీ స్త్రీలకు పండ్లు,గాజులు,సరుకులను పంపిణీ చేసిన సర్పంచ్ అనిత రవీందర్..



జనగామ జిల్లా:

దేవరుప్పుల మండలం,ధారావత్ తండాలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు,గాజులు,సరుకులను పంపిణీ చేసిన ధరావత్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ అనితరవీందర్ నాయక్. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి,అంగన్వాడీ టీచర్స్ అరుణ,ఉపేంద్ర,గర్భిణి స్త్రీలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరుబాట..



జనగామ జిల్లా: భూపాలపల్లి కేటీపీపీ థర్మల్ పవర్ ప్లాంట్ సందర్శనకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపుతో ఆయన వెంట జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,దేవరుప్పుల మండల నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లారు.విద్యుత్ కోతలు, కేటీపీపీలో ఉత్పత్తి తగ్గడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సింగరేణి బకాయిలు చెల్లించి విద్యుత్ ఉత్పత్తికి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని పల్లా సుందర్ రాంరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బాబ్బూరి శ్రీకాంత్ గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు తీగల దయాకర్,చింత రవి,మండల నాయకులు ఏల సుందర్,కొల్లూరి సోమన్న,కోతి ప్రవీణ్,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు,మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, మాచర్ల బాబు,తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

?దోమ, సెప్టెంబర్ 25 (తెలంగాణ డైలీ న్యూస్) :

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జారీచేసిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామ సర్పంచ్ సుగుణ చిన్నయ్య, ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.జి.పి.ఒ పద్మ గారు స్వయంగా గ్రామానికి విచ్చేసి అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, లబ్ధిదారుల మొఖంలో చిరునవ్వులు వెలిశాయి.కార్డులు అందుకున్న పేద ప్రజలు ప్రభుత్వంపై తమ కృతజ్ఞతలను, సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక సర్పంచ్ సుగుణ సుందరి చిన్నయ్య ప్రత్యేకంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికే అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కొనియాడారు. ప్రజల సంక్షేమమే ఏకైక ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ?అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలనే సదుద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిరంతర ప్రక్రియగా మార్చివేశామని హర్షం వ్యక్తం చేశారు. ఎప్పుడైనా అర్హత ఉన్న కొత్త పేద కుటుంబాలు దరఖాస్తు చేసుకునేలా



వెసులుబాటు కల్పించామని వెల్లడించారు. ప్రభుత్వ ఈ సరికొత్త నిర్ణయం వల్ల అర్హులైన పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు సకాలంలో ఆహార భద్రత లభించనుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ, వాడు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు పోలీసుల హెచ్చరిక.

అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు నీటి ప్రాంతాల వైపు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు
బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాచినేని రవి.



బోనకల్ సెప్టెంబర్ 24 పోలీస్ నిఘా

బోనకల్ మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాబోయే రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోనకల్ ఎస్సై మాచినేని రవి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. చెరువులు కాలువలు ఇతర నీటి ప్రాంతాల వద్దకు వెళ్లవద్దని ముఖ్యంగా పిల్లలను ఆ ప్రాంతాల్లో ఆడుకోవడానికి అనుమతించవద్దని సూచించారు. వర్షాల కారణంగా రోడ్లపై చెట్లు పడటం రహదారులకు అడ్డంకులు ఏర్పడటం లేదా నీటి ప్రవాహం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడితే వెంటనే బోనకల్ పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు. చిన్న చిన్న ఆనందాల కోసం అజాగ్రత్తగా వ్యవహరించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు

దోమలో భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు..

దోమ, సెప్టెంబర్ 25 (తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ జిల్లా దోమ మండలం కేంద్రంలో గురువారం వినాయక పూజలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. దోమలోని శివాలయం ఆవరణలో ఉన్న వినాయకుడికి మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి దుంపతుల ద్వారా అర్చకులు శేషాద్రి రావు ప్రత్యేక పూజలు చేయించారు.?ఈ వేడుకల సందర్భంగా కుదురుమళ్ళ అరుణ్, తరుణ్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శివ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఖాజా పాషా, వార్డ్ సభ్యుడు మైను, హరే కృష్ణ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



శాలి వాహన యూత్ ఆధ్వర్యంలో గణనాథుని శోభయాత్ర ...

కనగల్ 24 సెప్టెంబర్ :

కనగల్ మండలం పగిడిమర్రి గ్రామములో శాలి వాహన యూత్ ఆధ్వర్యంలో గణనాథుని శోభ యాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా లడ్డు వేలం పాట కూడా జరిగింది. నీలకంఠం యాదయ్య అండాలు, నీలకంఠం నాగరాజు మౌనిక, వెంకటేష్ కుటుంబం 33500రూపాయలకు కైవసం చేసుకున్నారు. అందులో భాగంగా మహిళలు డాన్సులు, కోలాటం, భజన కీర్తనలు చాలా వైభావంగా చేశారు. అందులో భాగంగా ముఖ్య నాయకులు గ్రామ సర్పంచ్ నాగవెల్లి నాగమణి సైదులు, మాజీ సర్పంచ్ గోలి నర్సి రెడ్డి, జగాల్ రెడ్డి, సుంకి రెడ్డి కృష్ణ రెడ్డి, వార్డ్ నెంబర్ లలిత సైదులు, మాజీ వార్డ్ నెంబర్ శ్రీనివాస్, మరియు రాజు వెంకన్న, శివ, సాయి, విజయ్ రాకేష్, యాదగిరి, నాగరాజు, అశోక్, జగన్, సిద్దు, వినయ్, జనార్దన్, మరియు కోలాట బృందం తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం..

నత్తనడకన డ్రైనేజీ పనులు..

- మూడు నెలలైనా పూర్తి కాని డ్రైనేజీ పనులు..
- కంపు కొడుతున్న మురుగుతో షాపుల్లో కూర్చోలేని దుస్థితి
- పండుగ వేళ వ్యాపారుల పొట్టకొడుతున్న మున్సిపల్ అధికారులు..
- ఎన్ని సార్లు ఫోన్ చేసిన ఫోన్ ఎత్తని మున్సిపల్ కమిషనర్





పరిగి, సెప్టెంబర్ 25 (తెలంగాణ డైలీ న్యూస్) : ప్రజల ప్రాణాలతో, వ్యాపారుల పొట్ట కొట్టేలా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు, చైర్మన్ పనులు మొదలుపెట్టి మూడు నెలలు కావస్తున్న పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటే ఆందోళనకు గురవుతున్న వ్యాపారస్తులు, ?వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ చైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్న 16వ వార్డులో అభివృద్ధి పనులు పూర్తిగా పట్టాల తప్పాయి. గంజి రోడ్డులోని పాత వాసవి షాప్ నుండి గాంధీ చౌక్ వరకు చేపట్టిన సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానిక వ్యాపారస్తులు, నివాసితులు తీవ్రమైన నష్టాలను, నరకయాతనను ఎదుర్కొంటున్నారు. పనులు ప్రారంభించి దాదాపు మూడు నెలలు కావస్తున్నా ఇంకా పూర్తి కాకపోవడం మున్సిపల్ అధికారుల, చైర్మన్ తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. ?ఈ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో పర్యవేక్షణ లోపించడం వల్ల చుట్టుపక్కల ఇళ్లవారు తమ బాత్రూమ్ పైపులను నేరుగా ఈ సైడ్ డ్రైనేజీకి వదిలేశారు. దీనివల్ల డ్రైనేజీ పూర్తిగా జమైపోయి మురుగునీరు నిలిచిపోవడంతో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతోంది. ఆ కంపు భరించలేక వ్యాపారస్తులు తమ షాపుల్లో కనీసం అడుగుపెట్టలేని దయనీయ పరిస్థితి నెలకొంది. షాపుల ముందు నడక దారులు లేక, దుకాణదారులు వివిధ రూపాలలో తాత్కాలిక తడకలు ఏర్పాటు చేసుకుని ఇబ్బంది పడుతున్నారు. అయినప్పటికీ ఆ దుర్వాసన తీవ్రత ఎక్కువగా ఉండటంతో వినియోగదారులు ఆ షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదు. ?ప్రస్తుతం దసరా పండుగ సీజన్ నడుస్తున్న తరుణంలో వ్యాపారాలు జోరుగా సాగాల్సిన సమయంలో ఇలాంటి దుస్థితి రావడంతో వ్యాపారులు లబోదిబోమంటున్నారు. పండుగ సందర్భంగా వివిధ వస్తువులు కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజలు అటువైపు రావడానికి భయపడుతున్నారు. ఒకవైపు షాపులకు వెళ్లేందుకు దారి లేక, మరోవైపు ఆ భరించలేని దుర్వాసనతో తమ వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, లక్షల్లో నష్టపోతున్నామని వ్యాపారస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ తీవ్రమైన సమస్యపై పలుమార్లు మున్సిపల్ చైర్మన్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా కనీస స్పందన కరువైందని బాధితులు వాపోతున్నారు. ?ప్రజల సంక్షేమం కోసం, పట్టణాభివృద్ధి కోసం ఉండాల్సిన అధికారులు ఇలా బాధ్యతారహితంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని సమద్ హితవు పలికారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి వికారాబాద్ జిల్లా పరిగిలోని 16వ వార్డులో నత్తనడకన సాగుతున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే పరిశీలించాలని డిమాండ్ చేశారు. పనులను వేగవంతం చేసి, డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

- ఎన్నిసార్లు చేసినా ఫోన్ ఎత్తనీ మున్సిపల్ కమిషనర్..

సమస్యలు చెప్పేందుకు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తకపోవడం ఎంతవరకు సమంజసం అంటూ తీవ్ర స్థాయిలో మండిపడిన మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు అబ్దుల్ సమద్ ఈ సందర్భంగా సమద్ మాట్లాడుతూ.. మున్సిపల్ కమిషనర్, చైర్మన్ ఈ సమస్యపై అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సమస్య పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు అనేకసార్లు ఫోన్ చేస్తే కనీసం లిఫ్ట్ చేయడం లేదని ఆయన ధ్వజమెత్తారు. మున్సిపల్‌లో ప్రజలకు సమస్యలు తలెత్తినప్పుడు కాలనీల ప్రజలు, వార్డు ప్రజలు కమిషనర్‌కు లేదా చైర్మన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే, వారే ఫోన్లు ఎత్తకపోతే ప్రజల సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్న చైర్మన్, కమిషనర్ తీరు మారాలని ఆయన హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం..
సమాచార కమిషన్‌లో 20 అప్పీళ్లు దాఖలు

- అధికారుల నిర్లక్ష్యంపై సమాచార కమిషన్‌ను ఆశ్రయించిన హుస్సైని



పరిగి, సెప్టెంబర్ 25 (తెలంగాణ డైలీ న్యూస్) :
సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకుంటే సకాలంలో సమాచారం ఇవ్వలేదని, అందుకే దాదాపు ఇరవై అప్పీళ్లతో రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించినట్లు సేవా రత్న అవార్డు గ్రహీత, మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సేవా సంఘం కార్యవర్గ అధ్యక్షులు సయ్యద్ షా మొహమ్మద్ హుస్సైని తెలిపారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం కోసం తాము సమాచార హక్కు చట్టాన్ని వినియోగిస్తూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు పలు అంశాలపై దరఖాస్తులు, మొదటి అప్పీళ్లు దాఖలు చేశామని చెప్పారు. అయితే సంబంధిత అధికారులు చట్టం నిర్దేశించిన సమయంలో కోరిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో అందించలేదని, కొన్ని సందర్భాల్లో అసంపూర్ణ సమాచారం మాత్రమే ఇచ్చారని తెలిపారు. అలాగే మొదటి అప్పీళ్ల అధికారులు తమను విచారణకు పిలిచి వాదనలు వినే అవకాశం కూడా కల్పించలేదని పేర్కొన్నారు. ?వివిధ ప్రభుత్వ శాఖలకు చట్టంలోని ఆరవ సెక్షను మొదటి ఉప విభాగం కింద సమాచార దరఖాస్తులు సమర్పించామని తెలిపారు. సంబంధిత కార్యాలయంలో సమాచారం అందుబాటులో లేకపోతే మూడవ ఉప విభాగం ప్రకారం సంబంధిత ప్రజా అధికారానికి దరఖాస్తును బదిలీ చేయాల్సి ఉన్నప్పటికీ, అనేక సందర్భాల్లో సమాచారం సకాలంలో అందలేదని వివరించారు. దరఖాస్తులకు సాధారణంగా ఏడవ సెక్షను మొదటి ఉప విభాగం ప్రకారం ముప్పై రోజుల్లో సమాచారం అందించాల్సి ఉండగా, నిర్ణీత గడువులో సమాచారం ఇవ్వని సందర్భాల్లో అదే సెక్షను ఆరవ ఉప విభాగం ప్రకారం సమాచారం ఉచితంగా ఇవ్వాల్సి ఉంటుందని గుర్తుచేశారు. ?సమాచారం అందకపోవడంతో పందొమ్మిదవ సెక్షను మొదటి ఉప విభాగం కింద మొదటి అప్పీళ్లు దాఖలు చేసినప్పటికీ, సంబంధిత అధికారులు తమను విచారణకు పిలవలేదని, అప్పీళ్లను సకాలంలో పరిష్కరించలేదని, కోరిన సమాచారాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకు తగిన చర్యలు తీసుకోలేదని హుస్సైని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సెక్షను ఆరవ ఉప విభాగం ప్రకారం మొదటి అప్పీళ్లను సాధారణంగా ముప్పై రోజుల్లో, ప్రత్యేక కారణాలు నమోదు చేసిన సందర్భంలో గరిష్టంగా నూట నలభై ఐదు రోజుల్లో పరిష్కరించాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌లో పందొమ్మిదవ సెక్షను మూడవ ఉప విభాగం కింద మొత్తం ఇరవై రెండవ అప్పీళ్లు దాఖలు చేసినట్లు తెలిపారు. ప్రతి కేసులోనూ తమకు విచారణ అవకాశం కల్పించాలని, సంబంధిత ప్రజా సమాచార అధికారులు మరియు మొదటి అప్పీళ్ల అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని, తాము కోరిన ప్రభుత్వ రికార్డులు మరియు సమాచారాన్ని చట్ట ప్రకారం పూర్తిగా అందించేలా ఆదేశాలు ఇవ్వాలని కమిషన్‌ను కోరినట్లు వెల్లడించారు.అలాగే సమాచారం ఇవ్వడంలో ఆలస్యం, అనవసరమైన నిరాకరణ, అసంపూర్ణ సమాచారం లేదా చట్టపరమైన బాధ్యతలను నిర్వర్తించడంలో నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే ఇరవైవ సెక్షను మొదటి ఉప విభాగం ప్రకారం సంబంధిత అధికారిపై రోజుకు రెండు వందల యాభై రూపాయల చొప్పున గరిష్టంగా ఇరవై ఐదు వేల రూపాయల వరకు జరిమానా విధించాలని, అవసరమైన సందర్భాల్లో రెండవ ఉప విభాగం ప్రకారం శాఖాపరమైన చర్యలకు సిఫారసు చేయాలని కోరినట్లు తెలిపారు.అదేవిధంగా పందొమ్మిదవ సెక్షను ఐదవ ఉప విభాగం ప్రకారం సమాచారం నిరాకరణ చట్టబద్ధమైనదేనని నిరూపించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుందని, ఎనిమిదవ ఉప విభాగం ప్రకారం సమాచార కమిషన్‌కు అవసరమైన ఆదేశాలు జారీ చేసే అధికారాలు ఉన్నందున ప్రతి కేసును సమగ్రంగా విచారించి ప్రజలకు కోరిన సమాచారాన్ని అందేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరినట్లు హుస్సైని తెలిపారు. ?ప్రభుత్వ శాఖలు నాల్గవ సెక్షను ప్రకారం స్వయంగా ప్రకటించాల్సిన సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, దరఖాస్తులు మరియు మొదటి అప్పీళ్లను నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించి పారదర్శకమైన పరిపాలన అందించాలని ఆయన కోరారు. ?సమాచార హక్కు చట్టం ప్రజలకు కల్పించిన చట్టబద్ధమైన హక్కు అని, ప్రభుత్వ శాఖల నుంచి సమాచారం కోరినప్పుడు చట్టం నిర్దేశించిన గడువులో సమాధానం ఇవ్వడం అధికారుల బాధ్యత అని హుస్సైని పేర్కొన్నారు. సమాచారం అందకపోతే ప్రజలు చట్టబద్ధంగా మొదటి అప్పీలు, రెండవ అప్పీలు వంటి మార్గాలను వినియోగించుకోవచ్చని, అందులో భాగంగానే తాము కూడా రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించి విచారణ, పూర్తి సమాచారం, బాధ్యత వహించాల్సిన అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన ముగించారు.

వినాయక మండపంలో కొబ్బరికాయ కొట్టగా పువ్వు ప్రత్యక్షం: భక్తుల హర్షం

దేవరకొండ 24సెప్టెంబర్ :



దేవరకొండ పట్టణంలోని 1వ వార్డులో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో గురువారం ఓ ఆసక్తికర,శుభకరమైన సన్నివేశం చోటుచేసుకుంది.1వ వార్డు పరిధిలోని వినాయక మండపంలో కొలిచిన విఘ్నేశ్వరుడిని 'పోలీస్ నిఘా' దేవరకొండ రిపోర్టర్ పులిజా ల గోవర్ధన్ దర్శించుకుని భక్తిశ్రద్ధల తో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.?అనంతరం స్వామివారి సన్నిధిలో కొబ్బరికాయ కొట్టగా, లోపల సంపూర్ణంగా వికసించిన కొబ్బరి పువ్వు ప్రత్యక్షమైంది. వినాయక నిమజ్జనం సందర్భంగా పూజా సమయంలో కొబ్బరికాయలో పువ్వు రావడం అత్యంత శుభసూచకమని,ఇది విఘ్నేశ్వరుడి సాక్షాత్కార అనుగ్రహమని స్థానిక భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.?విషయం తెలుసుకున్న కాలనీవాసులు,భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కొబ్బరి పువ్వును దర్శించుకోవడంతో మండపం వద్ద ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది.గణనాథుడి కృపతో దేవరకొండ పట్టణ ప్రజలందరికీ అంతా మంచి జరగాలని, సర్వ విఘ్నాలు తొలగి సుఖశాంతులు చేకూరాలని పులిజాల గోవర్ధన్ ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, మండప నిర్వాహకులు, స్థానిక కాలనీ భక్తులు పాల్గొన్నారు.

రాజీవ్‌నగర్‌లో ముంపు ప్రాంతాల ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



ఖమ్మం సెప్టెంబర్ 24)
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు రాజీవ్‌నగర్‌లో నిన్న, ఇవాళ కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన 4వ వార్డు కౌన్సిలర్ వేముల శ్రావణి రత్నాకర్ వెంటనే మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ వెంటనే స్పందించి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, ఏఈ శ్రీ మాన్య , మేనేజర్ సుధీర్ తో కలిసి రాజీవ్‌నగర్‌లోని ముంపు ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షపు నీరు ఇళ్లలోకి చేరిన ప్రాంతాలను పరిశీలించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ, ప్రజల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు చేశారు ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అవసరమైతే గవర్నమెంట్ హైస్కూల్‌కు తరలించి, వారికి అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు
ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ పనితి సైదులు ఖమ్మం జిల్లా డాక్టర్స్ సెల్ చైర్మన్ డాక్టర్ కాపామురళీకృష్ణ ,ముళ్ళపాటి సీతారాములు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు పాలేటి నరసింహారావు వేముల రత్నాకర్ ఉండ్రు శ్యాంబాబు తోటకూర శ్రీకాంత్ ఉయ్యూరు రామకృష్ణ తదితరులుస్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

ఆసిఫాబాద్, సెప్టెంబరు 24 : గ్రామాల అభివృద్ధికి గ్రామసభలలో అవసరమైన పనులను గుర్తించి అభివృద్ధి చర్యలు చేపట్టే ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ కె హరిత అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌తో కలిసి సంబంధితశాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని గ్రామపంచాయతీలలో వీబీజీ రాంజీ పథకం ద్వారా వికసిత్ గ్రామ పంచాయతీ కింద అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వీబీజీ రాంజీ పథకం ద్వారా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి గ్రామసభల ద్వారా తీర్మానాలు చేయాలన్నారు. గ్రామాల్లో జనాభా పెరుగుదల, గ్రామాలు విస్తరిస్తున్నందున ప్రజలకు అవసరమయ్యే పనులను గుర్తించాలని తెలిపారు. వీబీజీ రాంజీ పథకం కింద 370 రకాల పనులు చేపట్టవచ్చన్నారు. అవసరమైన పనులను గుర్తించాలని చెప్పారు. గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని చెప్పారు. అభివృద్ధి ప్రణాళికలో వారు భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం గ్రామాల్లో పారిశుధ్యంపై అవగాహన స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్లను వినియోగించడంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో దత్తారావు, డీపీవోభిక్షపతి, సంబందితశాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జన ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని గొడవెల్లి వద్ద పెద్దవాగు వినాయక నిమజ్జన ప్రదేశాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయకులను తీసుకువచ్చే మార్గంలో వర్షాల వల్ల రహదారి బురదమయంగా మారిందన్నారు. రహదారపై గుంతలను పూడ్చాలన్నారు. నిమజ్జన ప్రదేశం వద్ద వెలుతురు ఉండేలా అవసరమైతే జనరేటర్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. నిమజ్జన సమయంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని పోలీసు బందోబస్తు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, మున్సిపల్ చైర్మన్ ఆకాష్, కమీషనర్ అంజయ్య, తహసిల్దార్ రీయాజ్‌అలీ తదితరులు పాల్గొన్నారు

శుక్రవారం,
సెప్టెంబర్ 25, 2026
తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
4

అయ్యా ఎమ్మెల్యే గారు కొత్త చెరువు

అభివృద్ధి ఏమైంది..

- ఎఫ్‌టీఎల్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి..
- బాధితులకు ప్రత్యామ్నాయ భూమి కేటాయించి న్యాయం చేయాలి
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే వెంటనే నెరవేర్చాలి
- బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్ డిమాండ్



?పరిగి, సెప్టెంబర్ 25 (తెలంగాణ డైలీ న్యూస్) :

పరిగి నియోజకవర్గంలోని కొత్తచెరువు అభివృద్ధి విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని తెలంగాణ ఉద్యమకారు డు, బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భం గా ముకుంద నాగేశ్వర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను విస్మరించి, కేవలం అబద్ధపు ప్రచారాలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆయన మండిపడ్డారు. సుమారు 28 ఎకరాలకు పైగా ఎఫ్‌టీఎల్ పరిధి ఉన్న కొత్తచెరువును సర్వనాశనం చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ముకుంద నాగేశ్వర్ ఆరోపించారు. చెరువులో కేవలం ఐదు, ఆరు గుంటల విస్తీర్ణంలో, గజం లోతు మాత్రమే మట్టిని తొలగించి అక్కడో చెక్ డ్యామ్ కట్టారని తెలిపారు. దీనినే చెరువును పూర్తిగా పునరుద్ధరించామని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆ కొద్దిపాటి ప్రాంతంలో వర్షపు నీరు నిండి చెక్ డ్యామ్ పైనుంచి పారితే, అదేదో గొప్పగా అలుగు పారిందని పూజలు చేసుకుంటూ ప్రచారం చేసుకోవడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ ఇలాగే సాగుతున్నాయా అని ఆయన నిలదీశారు.కొత్తచెరువును కేవలం నామమాత్రంగా వదిలేయకుండా, దానిని ఒక చక్కటి మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. చెరువులో ఎల్లప్పుడూ నీరు నిలిచి ఉండేలా ఏర్పాట్లు చేసి బోటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే రాబోయే సంవత్సరం నుండి వినాయక నిమజ్జన కార్యక్రమాలను పరిగి కొత్తచెరువులోనే నిర్వహించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా లే-అవుట్ కు అనుమతులు మంజూరు చేసిన మాజీ సర్పంచ్‌పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ఎఫ్‌టీఎల్ పరిధిలో ప్లాట్లు కొనుగోలు చేసి, ఇల్లు నిర్మించుకోలేక, ఆర్థిక అవసరాలకు అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్న నిరుపేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. బాధితులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూమిని కేటాయించి న్యాయం చేయాలని స్పష్టం చేశారు. కొత్తచెరువు అభివృద్ధి విషయంలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ మరియు సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని వాస్తవాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ముకుంద నాగేశ్వర్ విజ్ఞప్తి చేశారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో బీఆర్ఎస్ నేతల పరిశీలన



యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 24 :రాష్ట్రంలో విద్యుత్ రంగంలో నెలకొన్న పరిస్థితులు, థర్మల్ పవర్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గడానికి గల కారణాలను ప్రజల ముందుకు తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను సందర్శించారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి గురువారం ప్లాంట్‌ను పరిశీలించారు.దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో విద్యుత్ ఉత్పత్తి, ప్లాంట్ నిర్వహణ, ప్రస్తుత పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యుత్ రంగంలో చోటుచేసుకున్న మార్పులు, థర్మల్ పవర్ ప్లాంట్లలో ఉత్పత్తి తగ్గడానికి కారణాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని థర్మల్ పవర్ ప్లాంట్లను సందర్శిస్తున్నట్లు నాయకులు తెలిపారు.

61,000 వినాయకుడి గళ్ళ దక్కించుకున్న సర్పంచ్ సోనీ శేఖర్,

- యాభై ఒక్కవెయ్యిలకు లడ్డు దక్కించుకున్న నారాయణ రెడ్డి
- నిమజ్జనం వేడుకలు విజయవంతం చేసిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు
- పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ ఉప్పరి సోనీ శేఖర్



పరిగి, సెప్టెంబర్ 25 (తెలంగాణ డైలీ న్యూస్) :

వికారాబాద్ జిల్లా పరిగి మండలం పోల్కంపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. గత 11 రోజులుగా భక్తుల పూజలందుకున్న గ్రామ గణనాథుని నిమజ్జన వేడుకలు కన్నుల పండువగా సాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన భక్తిశ్రద్ధలతో కూడిన గళ్ళ, లడ్డు, వేలంపాట కార్యక్రమంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ ఉప్పరి సోనీ శేఖర్ 61 వేలకు గల్లా దక్కించుకోగా గ్రామానికి చెందిన బి. నారాయణ రెడ్డి తీవ్ర పోటీ మధ్య గణనాథుని లడ్డును రూ. 51,000లకు దక్కించుకుని భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పరి సోనీ శేఖర్ మాట్లాడుతూ..?మా పోల్కంపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకలు ప్రతి ఏటా ఎంతటి ఘనంగా జరుగుతాయో అందరికీ తెలిసిందే. గ్రామ ప్రజలందరి సహకారంతో ఈ ఏడాది కూడా ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేలంపాటలో వినాయకుడి గళ్లని దక్కించుకోవడం నాకు దక్కిన గొప్ప భాగ్యంగా భావిస్తున్నాను. మన గ్రామ ప్రజల ఐక్యత, భక్తిభావమే ఈ ఉత్సవాల విజయానికి అసలు సిసలు కారణం. స్వామివారి దయతో మన గ్రామం మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరింట్లో సిరులు కురవాలని, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్క యువకునికి, గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు అని సర్పంచ్ తెలిపారు.

– లడ్డు దక్కించుకోవడం సంతోషంగా ఉంది – నారాయణరెడ్డి

ఈ సందర్భంగా బి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. మా గ్రామంలో కొలువైన వినాయక స్వామి లడ్డును దక్కించుకోవడం నాకు దేవుడు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నాను. గత 11 రోజులుగా స్వామివారికి జరిగిన పూజలు, గ్రామస్తుల ఐక్యత చూసి ఎంతో సంతోషం వేసింది. స్వామివారి ఆశీస్సులు నా కుటుంబంపైనే కాకుండా, గ్రామ ప్రజలందరిపై ఉండాలని మనసారా కోరుకున్నాను. భక్తిభావంతో స్వామివారిని కొలిస్తే ఆ లక్ష్మీదేవి కటాక్షం, విఘ్నేశ్వరుని దీవెనలు ఎల్లప్పుడూ మన వెంటే ఉంటాయి. ఈ ఏడాది మా ఊర్లో పంటలు బాగా పండి, అందరూ సుభిక్షంగా ఉండాలని ఆ స్వామిని వేడుకునట్టు నారాయణరెడ్డి తెలిపారు.

– ప్రశాంతంగా ముగిసిన నిమజ్జన వేడుకలు మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ?పోల్కంపల్లి గ్రామంలో ప్రతి ఏటా వినాయక చవితి వేడుకలను ప్రజలందరూ ఎలాంటి విభేదాలు లేకుండా ఐక్యమత్యంతో జరుపుకోవడం మన అందరికీ గర్వకారణం. ఈరోజు లడ్డు వేలంపాటలో నారాయణ రెడ్డి భక్తి శ్రద్ధలతో ముందుకు వచ్చి లడ్డును దక్కించుకోవడం అభినందనీయం. ఇలాంటి వేడుకలు గ్రామంలోని ప్రజల మధ్య అన్నదమ్ముల అనుబంధాన్ని, ఐక్యతను మరింత పెంచుతాయి. విఘ్నేశ్వరుని దయతో మన గ్రామం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ ఆయురారో గ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఉత్సవాలను విజయవంతం చేసిన కమిటీ సభ్యులకు, గ్రామ యువకులకు ప్రత్యేక అభినందనలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్‌కు పునాది.. ఆర్టీసీ కాలనీ ప్రభుత్వ బడిలో కొత్త తరగతులు..!

- చిన్నారులకు సర్కారు బడి బాట.. ప్రీ-ప్రైమరీతో తొలి అడుగు..!
- 8వ కౌన్సిలర్ బి. సుధీర్

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్, సెప్టెంబర్ 24):







షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరం నుంచి తొలిసారిగా ప్రీ-ప్రైమరీ తరగతులను గురువారం ప్రారంభించారు. 8వ వార్డు కౌన్సిలర్ బి.ఎస్. సుధీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. రజిత కలిసి తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బి.సుధీర్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడారు.చిన్నారుల్లో చిన్న వయస్సు నుంచే విద్యపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు సామాజిక నైపుణ్యాలు, ప్రాథమిక అవగాహన, అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో ప్రీ-ప్రైమరీ విద్య కీలకంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.స్థానిక ప్రాంతంలోని చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాల సిబ్బంది చేస్తున్న కృషిని కౌన్సిలర్ అభినందించారు. పిల్లలకు అనుకూలమైన వాతావరణంలో విద్యాభ్యాసం సాగించేలా, భవిష్యత్ విద్యకు బలమైన పునాది ఏర్పడే విధంగా ప్రీ-ప్రైమరీ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ తరగతుల ప్రారంభంతో ఆర్టీసీ కాలనీ పరిసర ప్రాంతాల చిన్నారులకు ప్రభుత్వ పాఠశాలలోనే ప్రాథమిక విద్యా అవకాశాలు మరింత చేరువయ్యాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వి. రజిత, ఉపాధ్యాయులు వనజ, ధనలక్ష్మి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా మందిరంలో మొబైల్ వైద్య శిబిరం

భక్తులకు వైద్య పరీక్షలు..
ఉచితంగా మందుల పంపిణీ



హనుమకొండ, సెప్టెంబర్ 24

ఆదిత్య బిర్లా ఫౌండేషన్, స్మైల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయిబాబా మందిరంలో మొబైల్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో మందిరానికి వచ్చిన భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలకు, భక్తులకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు ఇలాంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మందిరం చైర్మన్ మోతుకుమల్లి హరగోపాల్, ధర్మకర్తలు వెయ్యి గండ్ల రమేష్, నిమ్మల శ్రీనివాస్, సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

మైనంపల్లిలో ఓటర్ల ప్రత్యేక సవరణ హియరింగ్.. హాజరైన సర్పంచ్‌లు, రెవెన్యూ అధికారులు



దేవరకొండ 24సెప్టెంబర్

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా మైనంపల్లి గ్రామంలో నేడు ప్రత్యేక హియరింగ్ (విచారణ) కార్యక్రమం నిర్వహించారు.

?ఓటర్ల జాబితాలో పేర్లు తప్పుగా పడి, అధికారుల నుండి నోటీసులు అందుకున్న స్థానిక ఓటర్ల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ హియరింగ్ కార్యక్రమంలో మైనంపల్లి సర్పంచ్ రాంసింగ్ నాయక్, అంబాటోనీ గూడెం సర్పంచ్ హరికృష్ణ, మండల రెవెన్యూ అధికారి (వీ=నా) కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొని, ఓటర్ల సమస్యలను పరిశీలించారు.

?ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలోని తప్పులను సరిదిద్దే ప్రక్రియను అధికారులు పరిశీలించారు. నోటీసులు అందుకున్న వారు తమ తప్పులను సరిదిద్దుకోవడానికి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని, విచారణను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు మరియు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్

ఐపీఎల్ వేలంపై బీసీసీఐ కీలక ప్రకటన.. ఈ సారి భారత్‌లోనే.. ఎక్కడో తెలుసా..?



ప్రపంచంలోనే అత్యంత పాపులర్ క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2027 సీజన్ వేలానికి రంగం సిద్ధమవుతోంది. గత మూడేళ్లుగా విదేశాల్లో జరిగిన ఐపీఎల్ వేలాన్ని ఈసారి మళ్లీ భారత్‌లోనే నిర్వహించబోతున్నట్లు బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. పర్యాటక కేంద్రమైన గోవా వేదికగా ఈ ఏడాది డిసెంబర్‌లో ఐపీఎల్ 2027 వేలం జరగనుంది. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఈ కీలక వివరాలను వెల్లడించారు. గతంలో సౌదీ అరేబియా, దుబాయ్, అబుదాబి వంటి అంతర్జాతీయ వేదికలపై మూడు విడతలుగా విజయవంతంగా నిర్వహించిన తర్వాత ఈసారి డిసెంబర్‌లో స్వదేశంలోని గోవాలో ఐపీఎల్ వేలాన్ని ఏర్పాటు చేయాలని బోర్డు నిర్ణయించిందని ఆయన తెలిపారు.ఈసారి జరగబోయేది మినీ వేలం కావడంతో ఫ్రాంచైజీలు తమ ప్రధాన ఆటగాళ్లను అలాగే అట్టేపెట్టుకునే అవకాశం ఉంది. 2027 సీజన్‌కు సంబంధించి ప్రతి ఫ్రాంచైజీ వద్ద బేస్‌లైన్ పర్స్ విలువ రూ. 120 కోట్లుగా ఉండనుండగా, మొత్తం సాలరీ క్యాప్‌ను రూ. 157 కోట్లుగా నిర్ణయించారు. అయితే ఆటగాళ్ల కొనుగోలుకు ఫ్రాంచైజీల వద్ద మిగిలే తుది బడ్జెట్ ఎంతనేది రిటెన్షన్ ప్రక్రియ, ప్లేయర్ల విడుదల, ట్రేడింగ్ విండో ముగిసిన తర్వాతే తేలనుంది. మరోవైపు మ్యాచ్ ఫలితాలను శాసించే ఇంపాక్ట్ ప్లేయర్ నిబంధనను రాబోయే సీజన్‌లో కొనసాగించాలా వద్దా అనే అంశంపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

మరోవైపు భారత్ ఎ ఉమెన్స్, ఆస్ట్రేలియా ఎ ఉమెన్స్ జట్ల మధ్య సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 2 వరకు జరగాల్సిన మల్టీ డే మ్యాచ్ వేదికను ధర్మశాల నుంచి మొహాలీకి చేశారు. ఈ షెడ్యూల్ ప్రకారం మిగిలిన మార్చినట్లు బీసీసీఐ ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మైదానం, ఔట్‌ఫీల్డ్ చిత్తడిగా మారి మ్యాచ్ నిర్వహణకు అనుకూలంగా లేకపోవడంతోనే ఈ మార్పు చేశారు. ఈ షెడ్యూల్ ప్రకారం మిగిలిన మ్యాచ్‌లు ఇకపై మొహాలీలోని పీసీఏ ఐఎస్ బింద్రా స్టేడియంలో జరుగుతాయి. ప్రస్తుతానికి ఇరు జట్ల మధ్య జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు కూడా మొహాలీనే ఆతిథ్యం ఇస్తోంది. తొలి వన్డేలో 236 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి భారత్ 'ఎ' మహిళల జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. వాతావరణ పరిస్థితుల వల్ల మ్యాచ్‌లకు ఎలాంటి ఆటంకం కలగకుండా, క్రికెట్ కార్యకలాపాలు సజావుగా సాగేలా చూడటానికే ధర్మశాల వేదికను మొహాలీకి మార్చినట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా స్పష్టం చేశారు.

పసిపిల్లల ఆరోగ్యంతో చెలగాటమా..? నెస్లే ఇండియాపై FSSAI బిగ్ యాక్షన్.. 3 కేసులు నమోదు!



న్యూఢిల్లీ: శిశువుల ఫార్ములా ఆహార ఉత్పత్తులకు సంబంధించి నెస్లే ఇండియాపై భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఖీూూ×) చర్యలు ప్రారంభించింది. నెస్లేకు చెందిన శిశు పోషకాహార ఉత్పత్తులకు సంబంధించి మూడు వేర్వేరు విచారణ కేసులను నమోదు చేసినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ వెల్లడించింది.ఖీూూ× పరిశీలనలో నాన్ ఎక్సెల్లా ప్రో స్టేజ్-1, లాక్టోజెన్ ప్రో-1 ఉత్పత్తుల ప్రచారం, లేబుళ్లపై ఉన్న కొన్ని వాదనలపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నాన్ ఎక్సెల్లా ప్రో స్టేజ్-1కు సంబంధించి 'ఐదు హెచ్ఎంవోలు', 'వే ప్రోటీన్' వంటి అంశాలను ప్రచారంలో ప్రస్తావించినట్లు అధికారులు తెలిపారు. లాక్టోజెన్ ప్రో-1 విషయంలో 'వే ప్రోటీన్ సులభంగా జీర్ణమవుతుంది' అనే వాదనను పరిశీలించినట్లు పేర్కొన్నారు.ఈ వాదనలు శిశు ఆహార ఉత్పత్తుల విక్రయాలను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని, సంబంధిత నిబంధనలకు అనుగుణంగా లేవని ఎఫ్ఎస్ఎస్ఏఐ పేర్కొంది. శిశు పోషకాహారానికి సంబంధించిన 2020 నిబంధనల్లోని నాలుగో నిబంధనలోని రెండో ఉపనిబంధన, అలాగే శిశు పాల ప్రత్యామ్నాయాల చట్టంలోని సంబంధిత నిబంధనలను ప్రస్తావించింది.మరో కేసు తదుపరి దశ శిశు ఫార్ములా ఆహారం పోషక ప్రమాణాలకు సంబంధించినది. నెస్లే తయారు చేసిన ఒక నమూనాను ప్రయోగశాలలో పరీక్షించగా, అందులో బయోటిన్ పరిమాణం నిర్దేశిత ప్రమాణం కంటే తక్కువగా ఉన్నట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ తెలిపింది. అదే నమూనాను మరోసారి సూచిత ప్రయోగశాలకు పంపి పరీక్షించగా, అక్కడ కూడా నిర్దేశిత స్థాయి కంటే తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది.అయితే, నెస్లే ఇండియా తమ ఉత్పత్తులు వర్తించే నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని స్పష్టం చేసింది. సంబంధిత ఉత్పత్తుల లేబుళ్లకు ఎఫ్ఎస్ఎస్ఏఐ నిపుణుల కమిటీ ఆమోదం ఉందని కంపెనీ తెలిపింది. కాగా, ఈ మూడు కేసుల్లో తదుపరి విచారణ, నిర్ణయం చట్టపరమైన ప్రక్రియలో భాగంగా కొనసాగనుంది.

ఆసియా కప్ 2027కి 6 జట్లు ఖరారు.. లక్కీ ఛాన్స్ పట్టేసిన నేపాట్ టీం..!



వన్డే ఫార్మాట్‌లో జరగనున్న ఆసియా కప్ 2027 (ూంఱు జబజూ 2027) టోర్నీలో పాల్గొనే మొత్తం 6 జట్ల వివరాలు అధికారికంగా ఖరారయ్యాయి. గతంలో టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీలో 8 జట్లు బరిలో దిగగా, ఈసారి మాత్రం 6 జట్లకు మాత్రమే అవకాశం లభించింది. బంగ్లాదేశ్ (ఢీుఅస్త్రశ్రీుఎవంష్ట్ర) ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత క్రికెట్ జట్టు (ఎుఎ ×అఎఱు) తో పాటు పాకిస్తాన్ (శ్రీలంక (, అఫ్గానిస్థాన్ (ూటట్రస్త్రఫ్లుఅఱర్ఝుఅ) జట్లకు నేరుగా ప్రవేశం దక్కింది. ఈ జాబితాలో ఆఖరి స్థానం కోసం జరిగిన ఏసీసీ ప్రీమియర్ కప్ తుది పోరు అత్యంత ఆసక్తికరంగా సాగింది.మలేషియా లోని బాయుమాస్ ఓవల్ మైదానంలో 10 అసోసియేట్ దేశాల మధ్య ఈ టోర్నీ నిర్వహించారు. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 12 వరకు సాగిన ఈ సిరీస్‌లో నేపాల్ జట్టు ఫైనల్ చేరింది. తుది పోరులో యూఏఈ (ఖూజు) జట్టుపై 44 పరుగుల తేడాతో విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది.నేపాల్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ ఆసిఫ్ షేక్ అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. కెప్టెన్ సందీప్) సారథ్యంలోని ఈ జట్టు స్థిరమైన ప్రదర్శనతో ఆసియా కప్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకుంది.నేపాల్ క్రికెట్ చరిత్రలో ఈ టోర్నీకి అర్హత సాధించడం కేవలం రెండోసారి మాత్రమే కావడం విశేషం. సరిగ్గా 2023వ సంవత్సరంలో తొలిసారిగా ఆసియా కప్‌లో అడుగుపెట్టిన ఈ జట్టు, అప్పట్లో భారత్ అలాగే పాకిస్తాన్ జట్లతో తలపడింది.అప్పట్లో ఒక్క మ్యాచ్‌లోనూ విజయం సాధించలేకపోయినప్పటికీ, గడిచిన మూడేళ్ల కాలంలో ఆటతీరును మెరుగుపరుచుకుంది. ఇప్పుడు మరింత అనుభవంతో బరిలోకి దిగుతున్న నేపాల్ జట్టు, అగ్రశ్రేణి జట్లకు గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధమవుతోంది.

మళ్లీ భారీగా పెరుగుతున్న బంగారం ధరలు.



. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంతుందో తెలుసా..?
బంగారం ధరలు నాన్ స్టాప్‌గా పెరుగుతున్నాయి.. ఇటీవల తగ్గి కాస్త ఊరటనిచ్చిన పసిడి ధరలు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయంగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులతో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నట్లు మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలతో గోల్డ్ రేట్లపై తీవ్ర ప్రభావం చూపుతుందని బులియన్ మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే.. రెండు రోజులుగా తగ్గిన బంగారం ధరలు.. బుధవారం తులంపై రూ.900ల వరకు పెరిగాయి.. తాజాగా పసిడి ధరలు పెరిగాయి.. అయితే.. పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా గురువారం (సెప్టెంబర్ 24) ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల గోల్డ్ పై రూ.10 మేర పెరిగి ధర రూ.1,54,210 గా ఉది.22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధరపై రూ.10 పెరిగి.. రూ.1,41,360 గా ఉంది.వెండి కిలో ధరపై రూ.100 తగ్గి.. రూ.2,49,900 గా కొనసాగుతోంది.అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900 ఉంది.
ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,54,360, 22 క్యారెట్ల ధర రూ.1,41,510 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,54,190, 22 క్యారెట్ల ధర రూ.1,41,340 ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

ఫిక్సింగ్ ఆరోపణలపై CSK సీరియస్.. సెప్టెంబర్ 25న కీలక నిర్ణయాలు?



భారతీయ క్రికెట్ వర్గాలలో ప్రస్తుతం మ్యాచ్ ఫిక్సింగ్ వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒక ప్రముఖ మీడియా సంస్థ నిర్వహించిన సీక్రెట్ స్టింగ్ ఆపరేషన్ కారణంగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (ణూా), ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) ఫ్రాంచైజీ పేర్లు తెరపైకి వచ్చాయి. ఈ పరిణామంతో క్రికెట్ బోర్డులతో పాటు ఫ్రాంచైజీ యాజమాన్యాలు కూడా అప్రమత్తమయ్యాయి. ఆట పవిత్రతను కాపాడేందుకు సంబంధిత వర్గాలు కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నాయి.తెహెల్కా స్టింగ్ ఆపరేషన్‌లో వచ్చిన సంచలన ఆరోపణల ప్రకారం.. సీఎస్కే జట్టుకు చెందిన ఒక ఆటగాడు దేశీయ క్రికెట్ మాజీ ఆటగాడికి ఇన్‌సైడ్ సమాచారాన్ని లీక్ చేస్తున్నట్లు తేలింది. ఈ సమాచారాన్ని లండన్‌లోని బుకీలకు భారీ మొత్తానికి విక్రయించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ సెప్టెంబర్ 25న జరగనున్న వార్షిక సాధారణ సమావేశంలో ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చించాలని నిర్ణయించింది. అవినీతి నిరోధక కార్యకలాపాలను కఠినతరం చేయడంపై బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది.ఈ ఆరోపణల ప్రకారం.. మ్యాచ్‌లు ప్రారంభం కావడానికి ముందే ప్లేయింగ్ 11 వివరాలు, ఇతర కీలక సమాచారాన్ని సేకరించి బుకీలకు చేరవేశారు. దీని ద్వారా సుమారు 3 కోట్ల రూపాయల వరకు చేతులు మారినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే 2026 సీజన్ కోసం ఆ ఆటగాడిని నేరుగా ఎంపిక చేయనప్పటికీ, అంతర్గత సమాచారాన్ని సేకరించే వనరుగా ఉపయోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ తీవ్రమైన పరిణామాలతో సీఎస్కే మేనేజ్‌మెంట్ అంతర్గత విచారణకు కూడా సిద్ధమవుతున్నట్లు సమాచారంఈ వివాదంలో తన పేరు వినిపించడంతో ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో సెంట్రల్ డెల్లీ కింగ్స్ తరఫున ఆడిన వంశీ బేడి స్పందించారు. మాజీ రంజీ క్రికెటర్ రచిత్ భాటియా పేర్కొన్న స్టింగ్ ఆపరేషన్‌లో తన ప్రమేయం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను ఎలాంటి ఫిక్సింగ్ కార్యకలాపాలలో పాల్గొనలేదని సోషల్ మీడియా వేదికగా క్లారిటీ ఇచ్చారు. గతంలో 2025 ఐపీఎల్‌లో సీఎస్కే జట్టులో భాగమైన వంశీ బేడి, తనపై వస్తున్న నిరాధార ఆరోపణలను ఖండించారు. ఈ ఉదంతంపై బీసీసీఐ, యాంటీ కరప్షన్ యూనిట్ మరింత లోతుగా విచారణ జరిపే అవకాశం ఉంది.

ఇంట్లోనే ఎస్‌బీఐ ఈకేవైసీ చేసుకోవడం ఎలా? ఈ లింక్‌లను మాత్రం క్లిక్ చేయొద్దు



ఎస్‌బీఐ ఖాతాదారులు తమ ఖీజ (ఖఅశీఎ ్శీబతీ జబర్శీఎవతీ) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఉన్న ఖాతాకు =వ-ఖీజ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే అధికారిక ఆన్‌లైన్ మార్గాల్లో ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అయితే కేవైసీ పేరుతో వచ్చే నకిలీ ూమీలు, వాట్సాప్ మెసేజ్‌ల విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా స్వయంగా ఎస్‌బీఐ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించడం సురక్షితమని ఎస్‌బీఐ సూచిస్తోందిఒక కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉండవచ్చా?11న స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.. కారణం కొత్త ఇల్లు నిర్మించేటప్పుడు పునాది లెవల్ వరకు ఎంత ఖర్చు ?
ఆండ్రాయిడ్ లోగో ఆకుపచ్చ రోబోట్‌లా ఎందుకు ఉంటుంది?

ఎంచుకోండి: అందుబాటులో ఉన్న ఆప్షన్లలో కేవైసీ అప్‌డేట్ కేవైసీ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.అవసరమైన వివరాలు ఇవ్వండి: అవసరమైతే మీను నమోదు చేసి, స్క్రీన్‌పై కనిపించే కేవైసీ వివరాలను పరిశీలించండి. మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేయాలి.అవసరమైన పత్రాలు సమర్పించండి: మీ కేవైసీలో ఏ వివరాలను మార్చుతున్నారనే దానిపై ఆధారపడి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి రావచ్చు. ధృవీకరించండి: వివరాలను పరిశీలించిన తర్వాత రిక్వెస్ట్‌ను సబ్మిట్ చేసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ూూతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.
ఎస్‌బీఐ పరిశీలన తర్వాత కేవైసీ అప్‌డేట్: మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ పరిశీలించిన తర్వాత ఖీజ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తుంది.కొన్ని సందర్భాల్లో ఎస్‌బీఐ అధికారిక కేవైసీ అప్‌డేట్ సదుపాయం ద్వారా కూడా మీ వివరాలను గుర్తించి కేవైసీ ప్రక్రియను కొనసాగించవచ్చు. ఇందులో పుట్టిన తేదీ, పాన్, సీఐఎఫ్ నంబర్ లేదా అకౌంట్ నంబర్ వంటి వివరాలతో గుర్తింపు ప్రక్రియ ఉండవచ్చు.ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయి ఖీజ లేదా ఖీజ ఖజూఝవకు సంబంధించిన ఆప్షన్ కోసం చూడవచ్చు. సాధారణంగా కేవైసీ కోసం అడిగే పత్రాలను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.:ఏ వివరాలను అప్‌డేట్ చేస్తున్నారనే దానిపై పత్రాల అవసరం ఆధారపడి ఉంటుంది. పత్రాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అధికారిక పత్రాలు ఉన్నాయి.మోసాల విషయంలో జాగ్రత్త:మీకు వంటి మెసేజ్‌లు లేదా ద్వారా వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఎస్‌బీఐ హెచ్చరిస్తోంది. అలాగే తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దు. ఆ లింక్ ద్వారా మీ లాగిన్ వివరాలు, ూూ, కార్డు వివరాలు లేదా ఇతర బ్యాంకింగ్ సమాచారం దొంగిలించే అవకాశం ఉంటుంది.

ది ప్యారడైజ్ ట్విట్టర్ రివ్యూ..



దసరా లాంటి సూపర్ హిట్ సినిమా తర్వాత నాని, శ్రీకాంత్ కాంబినేషన్లో వచ్చిన పారడైజ్ సినిమా మీద అంచనాలు భారీగా ఉన్నాయి. మరి వాటన్నింటినీ నిలబెడుతూ పారడైజ్ అంచనాలు అందుకుందా లేదా అనేది పూర్తి రివ్యూలో చూద్దాం..కథ:భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన సవారి జాతికి మాత్రం స్వాతంత్రం రాదు. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో షికింజా మాలిక్ (మోహన్ బాబు) కనుసన్నల్లో సవారి జాతి బతుకుతుంది. వాళ్లకు గుర్తింపు లేకుండా చేస్తాడు మాలిక్. కానీ తమ జాతికి గుర్తింపు కావాలి అని సమ్మక్క (సోనాలి కులకర్ణి) పోరాడుతూ ఉంటుంది. ఆమె కొడుకు జడల్ (నాని) ఒక మర్డర్ కేసులో 14 సంవత్సరాలు జైల్లో ఉండి వస్తాడు. కాకపోతే తల్లి తప్పు చేసింది అని నమ్మి ఆమెకు దూరంగా ఉంటాడు. ఆ తర్వాత తన జాతి కోసం తల్లి చేసిన త్యాగం అర్థం చేసుకుంటాడు. అదే సమయంలో తిరిగి వచ్చిన తర్వాత షికింజా మాలిక్ కొడుకు విక్రమ్ మాలిక్ (రాఘవ్ జుయల్) తో జడలు కు గొడవ స్టార్ట్ అవుతుంది. అది పెరిగి పెద్దదై పెద్ద మాలిక్ వరకు వెళ్తుంది. ఆ తర్వాత ఏం జరిగింది.. సవారీల పోరాటం ఎంతవరకు వచ్చింది.. వాళ్లకు చివరికి గుర్తింపు వచ్చిందా లేదా అనేది కథ..కథనం:దర్శకుడు శ్రీకాంత్ ఓడలను వాళ్ళ టీం ముద్దుగా మెంటలోడు అని పిలుస్తారు.. ఆ మేకింగ్ ఏంటి.. ఆ టేకింగ్ ఏంటి.. శ్రీకాంత్ ఓడెల నిజంగానే మెంటలోడు అనుకుంటారు.. ఇది పాజిటివ్ యాంగిల్ లో..! ది పారడైజ్ ఫస్ట్ అఫ్ చూసిన తర్వాత నాని కెరీర్ బిగ్గెస్ట్ హిట్ కొట్టాడు అనిపించింది.. కానీ సెకండ్ హాఫ్ దారి తప్పాడు దర్శకుడు శ్రీకాంత్ ఓడెల. అంత పెద్ద ఇంటర్వెల్ సీక్వెన్స్ తర్వాత సెకండ్ హాఫ్ సరిగా డీల్ చేయలేకపోయాడు. ముఖ్యంగా ఫస్ట్ 15 నిమిషాలు చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. ఆ తర్వాత నాని ఇంట్రడక్షన్.. ప్రీ ఇంటర్వెల్ సీన్స్ మంచి హై ఇస్తాయి. కయాదు లోహర్ సీన్స్ గురించి నో డిస్కషన్.. హీరోయిన్ ట్రాక్ మీద కాస్త ఆలోచించి ఉండాల్సిందే. అలాంటి సన్నివేశాలు కచ్చితంగా ఇబ్బందికరంగానే ఉంటాయి. సెకండాఫ్ లో మోహన్ బాబు వచ్చే సన్నివేశాలు కూడా బాగున్నాయి. కానీ కీలకమైన సన్నివేశాల విషయానికి వచ్చేసరికి పట్టు తప్పినట్టు అనిపించింది. ఫస్టాఫ్ లో వర్కవుట్ అయిన ఎమోషన్ సెకండ్ హాఫ్ లో కుదరలేదు. దానితోడు అనవసరపు రాజకీయాలు సినిమాలో ఇరికించినట్టు అనిపించింది.. క్లైమాక్స్ కూడా పూర్తిగా రాజకీయం చేయడం అసంపూర్తిగా అనిపించింది. గుర్తింపు కోసం చేసే పోరాటానికి సంబంధించిన ఎమోషన్ మిస్ అవుతుంది.. కేవలం స్క్రీన్ మీద వయోలెన్స్ మాత్రమే కనిపిస్తుంది. చాలావరకు సన్నివేశాలు మాస్ ఆడియన్స్ ను మెప్పించేలా ఉన్నాయి. కాకపోతే వాటిని మరింత కన్విన్సింగ్ గా చెప్పి ఉంటే చాలా బాగుండేది.నటీనటులు:నాని తన వరకు అద్భుతంగా నటించాడు.. తన దర్శకుడు ఏం చెప్తే అది చేశాడు. మోహన్ బాబు ఈ సినిమాకు మేజర్ ప్లస్ పాయింట్.. కానీ ఆయనను కూడా ఇంకాస్త వాడుకొని ఉంటే బాగుండేది అనిపించింది. రాఘవ్ జుయల్ ఉన్నంతసేపు బాగున్నాడు. మరొక కీలక పాత్రలో సోనాలి కులకర్ణి బాగా నటించింది.. సంపూర్ణేష్ బాబు ఓకే. కయాదు లోహర్ ఉన్నంతవరకు పర్లేదు. మిగిలిన వాళ్ళు అన్నీ తమ తమ పాత్రలకు న్యాయం చేశారు.టెక్నికల్ టీంఈ సినిమాకు మెయిన్ హీరో అనిరుద్.. ఒక్క ముక్కలో చెప్పాలంటే సినిమా కోసం ప్రాణం పెట్టాడు. చాలా చోట్ల అనిరుద్ సంగీతం సినిమాను కాపాడింది. నవీన్ నూలి సెకండ్ హాఫ్ మీద ఫోకస్ చేసి ఉండాల్సిందే. సినిమాటోగ్రఫీ బాగుంది. శ్రీకాంత్ ఓడెల తనకు వచ్చిన గోల్డెన్ ఛాన్స్ ఇంకాస్త బాగా యూస్ చేసుకొని

నాని ఈ రేంజ్‌లో యాక్షన్ చేస్తారనుకోలేదు.. ఇరగదీశాడు : రామ్ లక్ష్మణ్ మాస్టర్స్



న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. రామ్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. నాని గారి క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ గారు చాలా కొత్తగా డిజైన్ చేశారు. రెండు జడలు వేసుకున్న హీరోను ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకు చూడలేదు. మాకు కూడా అది చాలా కొత్తగా అనిపించింది. నాని గారు ప్రేక్షకులకు కొత్తదనం ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. నాని గారు ఈ స్థాయిలో యాక్షన్ చేయడం ఇదే మొదటిసారి. ఇందులో యాక్షన్ సీన్స్ చాలా హెవీగా ఉంటాయి. 'దసరా' కంటే మూడు రెట్లు ఎక్కువ యాక్షన్ ఉంటుంది.
జడలతో యాక్షన్ సీక్వెన్స్ చేయడం మామూలు విషయం కాదు. యాక్షన్ చేస్తున్నప్పుడు ఆ జడలు రూపులకు, ముఖానికి తగులుతుంటాయి. అలాంటి యాక్షన్ సీక్వెన్స్ చేయడం మాకు కూడా కొత్త అనుభవమే. మా అసిస్టెంట్‌కు కూడా అలాంటి జడలు వేయించి అందులో ఉండే కష్టం తెలుసుకుని మరీ యాక్షన్‌ను కంపోజ్ చేశాం. నాని గారి కెరీర్‌లోనే ఇంత కష్టం ఎప్పుడూ పడలేదు. ప్రతి విషయంలో తన 100 శాతం కష్టపడ్డాడు. ఎన్ని టేక్స్ అయినా చేయాలని మనసులో ఫిక్స్ అయ్యాడు. నిజంగా నాని ఇంత కష్టపడతాడని మేం ఊహించుకోలేదు. అంత గొప్పగా ఈ సినిమా కోసం కష్టపడ్డాడు అన్నారు.నాని బేర్ బాడీతో చేసే యాక్షన్ సీక్వెన్స్‌లు ఉంటాయి. అవి స్క్రీన్‌పై చేయడం అంత ఈజీ కాదు. బాడీ బిల్డింగ్ చేయాలి. డైటింగ్‌లో ఉండాలి. ఇందులోనూ దర్శకుడు శ్రీకాంత్ తనకు అనుకున్నది వచ్చేంతవరకు రాజీపడరు. శ్రీకాంత్ తీసుకున్న విజన్‌కు నాని 100 శాతం న్యాయం చేశారు. అందులో మేం భాగమవడం అదృష్టంగా భావిస్తున్నాం. మా యాక్షన్ బ్లాక్స్ పూర్తి చేయడానికి దాదాపు పది రోజులు పట్టింది. ఇందులో కొత్త మనుషులు, కొత్త బాడీ లాంగ్వేజ్.. అంతా కొత్తగానే ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ ఎంచుకున్న కథ సహజంగానే యాక్షన్‌ను



ప్యారడైజ్ కోసం ఎవరు ఎంత రెమ్యునరేషన్స్ తీసుకున్నారో తెలుసా.

నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్ పై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. ఇప్పటివరకు విడుదలైన పాటలు సినిమాపై మంచి హైప్‌ను తీసుకురాగా.. మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేయకపోవడం మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. అసలు సినిమాలో ఎలాంటి కథను చూపించబోతున్నారు. ? నాని పాత్ర ఎలా ఉండబోతోంది. ? అని ఆడియన్స్ లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ 'ూ సర్టిఫికెట్ జారీ చేసింది. దీంతో ఈ చిత్రం ప్రధానంగా అడల్ట్ ఆడియన్స్, యూత్‌ను టార్గెట్ చేసేలా ఉండొచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ట్రైలర్ విడుదల చేయకుండా పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌తోనే సినిమాపై ఆసక్తిని పెంచుతున్నారు మేకందీంతో కథపై ప్రేక్షకుల్లో రకరకాల ఊహాగానాలు కొనసాగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో 'ది ప్యారడైజ్' అడ్వాన్స్ బుకింగ్స్‌కు మంచి స్పందన లభిస్తున్నట్లు ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నాని సినిమాలకు ఉన్న మార్కెట్‌తో పాటు పాటలు క్రియేట్ చేసిన బజ్ కూడా దీనికి కారణంగా చెబుతున్నారు. ఇతర భాషల్లో పరిస్థితి ఎలా ఉన్నా.. తెలుగు రాష్ట్రాల్లో మాత్రం సినిమాపై అంచనాలు గట్టిగానే కనిపిస్తున్నాయి. ది ప్యారడైజ్ ను నాని కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన చిత్రంగా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా

సీరియల్‌లో సింపుల్ లుక్స్..



బుల్లితెర సీరియల్స్‌కు తెలుగు ప్రేక్షకుల్లో ఉన్న ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతిరోజూ ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ కథాంశాలతో ఎన్నో సీరియల్స్ ప్రేక్షకులను అలరిస్తున్నాయి. కథలు కొన్ని సందర్భాల్లో రొటీన్‌గా అనివించినప్పటికీ.. నటీనటుల సహజమైన నటన, ఎమోషనల్ పెర్ఫార్మెన్స్ కారణంగా ఆయా సీరియల్స్‌కు మంచి ఆదరణ లభిస్తోంది. ముఖ్యంగా గత కొంతకాలంగా సీరియల్ నటీనటులకు కూడా సినిమాల హీరోహీరోయిన్ల తరహాలో ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడుతోంది.బుల్లితెరపై గుర్తింపు తెచ్చుకున్న పలువురు నటీనటులు వెండితెరపై అవకాశాలు అందుకుంటుండగా.. మరికొందరు సోషల్ మీడియాలోనూ భారీగా ఫాలోవర్లను సంపాదించుకుంటున్నారు. అలాంటి వారిలో కన్నడ బ్యూటీ అమూల్య గౌడ ఒకరు. తెలుగులో ఈమెను చూసినవారికి మాత్రం 'మీనా' అంటేనే వెంటనే గుర్తొస్తుంది. ప్రస్తుతం స్టార్ మాలో ప్రసారమవుతున్న 'గుండెనిండా గుడిగంటలు' సీరియల్‌లో మీనా పాత్రలో నటిస్తూ తెలుగు ప్రేక్షకులకు దగ్గరవుతోంది. 'గుండెనిండా గుడిగంటలు' సీరియల్‌లో అమూల్య గౌడ ఒక అమాయకమైన, కుటుంబ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే అమ్మాయి పాత్రలో కనిపిస్తోంది.బుల్లితెరపై గుర్తింపు తెచ్చుకున్న పలువురు నటీనటులు వెండితెరపై అవకాశాలు అందుకుంటుండగా.. మరికొందరు సోషల్ మీడియాలోనూ భారీగా ఫాలోవర్లను సంపాదించుకుంటున్నారు. అలాంటి వారిలో కన్నడ బ్యూటీ అమూల్య గౌడ ఒకరు. తెలుగులో ఈమెను చూసినవారికి మాత్రం 'మీనా' అంటేనే వెంటనే గుర్తొస్తుంది. ప్రస్తుతం స్టార్ మాలో ప్రసారమవుతున్న 'గుండెనిండా గుడిగంటలు' సీరియల్‌లో మీనా పాత్రలో నటిస్తూ తెలుగు ప్రేక్షకులకు దగ్గరవుతోంది. 'గుండెనిండా గుడిగంటలు' సీరియల్‌లో అమూల్య గౌడ ఒక అమాయకమైన, కుటుంబ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే అమ్మాయి పాత్రలో కనిపిస్తోంది.తన నటనలో సహజత్వాన్ని చూపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా భావోద్వేగ సన్నివేశాల్లో ఆమె పెర్ఫార్మెన్స్‌కు మంచి స్పందన వస్తోంది.

ఆమె చాలా తెలివైంది.. ఇలా నిలదొక్కుకోవడం అంటే మామూలు విషయం కాదు



అంతేకాకుండా, ఉదయభాను తన తండ్రి గొప్ప వారసత్వం గురించి అనేక విషయాలు పంచుకున్నారు. తన తండ్రి కలం పేరు కూడా ఉదయభాను అని, ఆయన కోహెడ్‌లో విగ్రహం ఉన్న గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఒక వ్యక్తికి ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఊర్లో విగ్రహం పెట్టడం అసాధ్యమని, ఇది తన తండ్రి గొప్పతనాన్ని తెలియజేస్తుందని ఉదయభాను అన్నారు. తన తండ్రి రాసిన కవితలన్నీ బయటకు వచ్చి ఉంటే బాగుండేదని, అయితే తాను చిన్నప్పుడే నాన్నకి దూరమవడం వల్ల వాటిని భద్రపరచలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కవితలు విప్లవాత్మకంగా ఉండేవని, అప్పటి పెత్తనం, దొరల మీద ఆయన కవితలు రాసేవారని, ఊరంతా కూర్చొని ఆయన కథలు వినేదని ఊరి ప్రజలు తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు.
తన తండ్రి గురించి ఒక జ్ఞాపకాన్ని కూడా ఉదయభాను పంచుకున్నారు. ఒక బాపు, రాములు మామ అని పిలవమనే వ్యక్తి, ఒకరోజు తమ ఇంటికి వచ్చి, చిన్నపిల్ల అయిన ఉదయభాను కాళ్ళు పట్టుకొని ముద్దు పెట్టుకున్నాడని, ఆమె వేలును తన తండ్రి వేలితో పోల్చుకొని "నాన్న కాళ్ళు, నాన్న కాళ్ళు" అని ఏడ్చాడని తెలిపారు. ఇది తన తండ్రి పట్ల ప్రజలకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తన తండ్రి దాదాపు 150 ఎకరాల భూమిని గ్రామానికి దానం చేశారని, ఆయన ఒక జమీందారని ఊరి ప్రజలు చెప్పేవారని ఉదయభాను వెల్లడించారు. ఆయనకు ఉన్న భావజాలమే ఆ దానానికి కారణమని, అయితే తమ కుటుంబం ఆ ఆస్తి నుంచి ఒక్క చిల్లిగవ్వ కూడా తీసుకోలేదని ఉదయభాను స్పష్టం చేశారు.

16 ఏళ్లకే చేదు అనుభవం.. బి గ్రేడ్ సినిమాలు.



టెలివిజన్ రంగంలో కనిపించే స్టార్‌డమ్ వెనుక ఎన్నో కష్టాలు, కన్నీళ్లు, అవమానాలు దాగి ఉంటాయి. తెరపై ఎంతో సంతోషంగా కనిపించే నటీనటులు.. తమ కెరీర్ ప్రారంభంలో ఎన్నో చేదు అనుభవాలను ఎదుర్కొంటుంటారు. ముఖ్యంగా అవకాశాల కోసం ప్రయత్నించే సమయంలో కొందరు ఎదుర్కొనే పరిస్థితులు ఆందోళన కలిగిస్తుంటాయి. ఇలాంటి అనుభవాలను చాలామంది తారలు సంవత్సరాల తర్వాత బయటపెడుతున్నారు. తాజాగా టెలివిజన్ నటి, బిగ్ బాస్ ఫేమ్ రష్మీ దేశాయ్ తన కెరీర్ తొలినాళ్లలో ఎదురైన ఓ భయానక సంఘటనను గుర్తుచేసుకున్నారు.కేవలం 16 ఏళ్ల వయసులోనే ఓ ఆడిషన్‌కు వెళ్లిన సమయంలో తనకు ఎదురైన అనుభవాన్ని గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించారు. ఆ ఘటనను గుర్తుచేసుకుంటూ తాను ఎంత భయపడ్డానో వివరించారు. రష్మీ దేశాయ్ చెప్పిన వివరాల ప్రకారం.. కెరీర్ ప్రారంభంలో ఆమెను ఓ ఆడిషన్ కోసం పిలిచారు. అవకాశంపై ఆశతో అక్కడికి వెళ్లిన ఆమెకు అక్కడ ఊహించని పరిస్థితి ఎదురైంది. ఆ ప్రదేశంలో తనతో పాటు మరెవరూ లేకపోవడంతో అనుమానం కలిగిందని ఆమె తెలిపారు. కేవలం 16 ఏళ్ల వయసులోనే ఓ ఆడిషన్‌కు వెళ్లిన సమయంలో తనకు ఎదురైన అనుభవాన్ని గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించారు. ఆ ఘటనను

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.